అల్లూరి సీతారామరాజు విశాలాంధ్ర పార్వతీపురం మన్యం
ఆదివారం 5, మే 2024

బృందాకారత్ రోడ్ షోను జయప్రదం చేయండి

ఈ నెల 8న పాడేరు, చింతపల్లి రోడ్ షోలలో పాల్గొననున్న బృందాకారత్
సిపిఎం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి బోనంగి చిన్నయ్య పడాల్

విశాలాంధ్ర-చింతపల్లి : ఈనెల 8న సిపిఎం పార్టీ తలపెట్టిన పాడేరు, చింతపల్లి రోడ్ షో లను జయప్రదం చేయాలని ఆ పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్ బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కారత్ ముఖ్యఅతిథిగా విచ్చేయుచున్నందున ఆమె పాల్గొనబోయే సభ స్థలాన్ని ఆ పార్టీ మండల కార్యదర్శి పాంగి ధనుంజయ్ తో కలిసి శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియా కూటమి బలపర్చిన అభ్యర్థుల విషయమే లక్ష్యంగా సిపిఎం పార్టీ ముందుకు సాగుతుందన్నారు, దేశంలో నరేంద్ర మోడీ ఓటమి తప్పదని ఇండియా కూటమి అభ్యర్థుల విజయం ద్వారానే ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, లౌకిక తత్వం కాపాడబడుతుందన్నారు, బిజెపి దేశంలో విభజించు పాలించు అన్న సూత్రంగా కుల మతాలు, ప్రాంతాల మధ్య తారతమ్య భేదాలు సృష్టిస్తూ పరిపాలిస్తుందని ఆరోపించారు. ఇండియా కూటమి అభ్యర్థుల గెలుపు ద్వారానే దేశానికి రక్షణ ఉంటుందన్నారు. ఎనిమిదో తారీఖున 11 గంటలకు పాడేరు, మధ్యాహ్నం 3గంటలకు చింతపల్లి రోడ్ షో లలో ఆమె పాల్గొననున్నారని, ఆమె పాల్గొనే ఈ రోడ్ షోలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కొయ్యూరు సిపిఎం మండల కార్యదర్శి సూరిబాబు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి : ఐటిడిఏ పిఓ సూరజ్ గనోరే

విశాలాంధ్ర-రంపచోడవరం : త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికలకు ఓటు హక్కు ఉన్న ప్రతి పౌరుడు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే తెలిపారు. శనివారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం నుండి వివిధ కార్యాలయాలకు సంబంధించిన అధికారులతో సిబ్బందితో ఓటర్ల ఓటు హక్కు నిర్భయంగా ఉపయోగించుకునే విధంగా బైక్ ర్యాలీ రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గానోరే, రంపచోడవరం సబ్ కలెక్టర్, రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి యస్. ప్రశాంత్ కుమార్, రంపచోడవరం డిఎఫ్ఓ జిజి నరేంద్రన్ అంబేద్కర్ సెంటర్. పంచాయితీ కార్యాలయం ఫారెస్ట్ చెక్ పోస్ట్ వరకు ఓటర్లకు అవగాహన కల్పించే విధంగా బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా రంప చోడవరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే మాట్లాడుతూ గత ఎన్నికల కంటే ఈ ఎన్నికలలో ఓటు హక్కు ఉన్న ప్రతి పౌరుడు నిర్భయంగా మీకు నచ్చిన అభ్యర్థులను ఓటు హక్కు ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా ఈ ర్యాలీలో పాల్గొన్న అందరూ మీచుట్టు ప్రక్కల ఉన్న వారందరినీ ఓటు హక్కు పై అవగాహన కల్పించాలని అదేవిధంగా ఈ ఎన్నికలలో ఓటింగ్ శాతం పెరగాలని ఆయన అన్నారు. రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి యస్. ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 399 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అదేవిధంగా ఓటు హక్కు ఉన్న ప్రతి పౌరుడు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా బైక్ ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఓటు హక్కు అనేది చాలా ముఖ్యమైనదని అందుకు 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఎన్నికల నిబంధన ప్రకారం ఓటు హక్కు కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఓటు హక్కు మన జన్మ హక్కు అనే నినాదంతో ఓటుహక్కు కలిగి ఉన్న ప్రతి పౌరుడుకి అవగాహన కలిగే విధంగా అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో బూత్ లెవెల్ అధికారులను కూడా నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. రంపచోడవరం డిఎఫ్ఓ జిజి. నరేంద్రన్ మాట్లాడుతూ మనకు స్వాతంత్రం వచ్చిన తర్వాత రాజ్యాంగం ద్వారా ఎన్నికల సంఘాన్ని నియమించడం జరిగిందని అదేవిధంగా ఈ ప్రక్రియ 1950 సంవత్సరం నుండి ఎన్నికలు జరుగుచున్నవని ఆయన తెలిపారు. ఓటు హక్కు ఉన్న ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునే బాధ్యత ఓటు హక్కు కలిగిన పౌరుడుపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారులు ఎ.కృష్ణ జ్యోతి, ఏవి రమణ, డిప్యూటీ తహసిల్దార్‌లు బి.రాజు. సత్యనారాయణ, డియం&హెచ్ఓ జి.ప్రకాశం, సిడిపిఓ సంధ్యారాణి, ఎం పి హెచ్ ఓ పీటర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. వెంకటేశ్వరరావు, సబ్ ఇన్స్పెక్టర్ మోహనరావు, అంగన్వాడీ సూపర్వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు, వీఆర్వోలు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడికి రిమాండ్

విశాలాంధ్ర-దుంబ్రిగూడ: ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరించే వ్యక్తి హత్య కేసులో నిందితుడు రుద్రధర్ సబార్ను పోలీసులు శనివారం కోర్టుకు హాజరుపరిచి రిమాండ్కు తరలించారు. అరకు సీఐ రుద్రశేఖర్, ఎస్సై సంతోష్కుమార్ ఈ కేసు వివరాలను శనివారం స్థానిక విలేకరులకు వెల్లడించారు. ఈనెల 1న మండల కేంద్రం దుంబ్రిగు డలో తహసీల్దార్ కార్యాలయ అసంపూర్తి భవనంలోని శృంగవరపుకోట మండలం రాజీపేట గ్రామానికి చెందిన బత్తిన శివ శ్రీనివాసను కర్రతో నిందితుడు బలంగా కొట్టడంతో అక్కడిక్కడే మృతి చెందారని చెప్పారు. వీరువురు ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి జీవనోపాధి పొందుతుండేవా రని వారు చెప్పారు. ప్లాస్టిక్ వ్యర్థాలలను సేకరించిన వీరు అరుకు సంతబయలులోని ప్లాస్టిక్ వ్యర్థాల కేంద్రంలో విక్రయించారన్నారు. వచ్చిన నగదుతో వీరు పంచుకోవాల్సి ఉండగా, బాధితుడు శివశ్రీ నివాస్ నిందితుడికి ఇవ్వకుండా తగడానికి దిగడంతో కోపోద్రేకుడైన నిందితుడు సబార్ బాధితుడుని కర్రతో తలపై బలంగా కొట్టి పారిపోయరని చెప్పారు. మృతి చెందిన బాధితుడికి ఆసుప త్రిలో తరలించి పోస్టుమార్థం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించడం జరిగిం దని' చెప్పారు. నిందితుడి కోసం గాలించగా అరకు సంతబయలులోని ప్లాస్టిక్ వ్యర్థాల కేంద్రంలో ఉండగా అదుపులో తీసుకొని అరెస్టు చేయడం జరిగిందన్నారు. నిందితుడిని న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచి సెంట్రల్ జైలుకు పంపించడం జరిగిందని వారు పేర్కొన్నారు.

కూటమి అభ్యర్థుల భారీ ర్యాలీ

విశాలాంధ్ర-ముంచింగిపుట్టు : మండల కేంద్రంలో శనివారం జరిగిన వారపు సంతలో తెదేపా అరకు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పాంగీ రాజరావు, టీడీపీ బీజేపీ జనసేన నాయకులు కార్యకర్తలు మద్దత్తుదారులు, ప్రజలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు, నాలుగు రోడ్ల నలుమూలల భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం వారపు సంత నలుమూలల తిరుగుతూ కమలం గుర్తుకు ఓటు వేసి తనను అరకు నియోజకవర్గం ఎంఎల్ఏగా,కొత్త పల్లి గీతాను ఎంపిగా భారీ మెజారిటీతో గెలిపించాలని రాజారావు ప్రజలను అభ్యర్థించారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలి వద్ద భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అరకు ఉమ్మడి అభ్యర్థి పాంగి రాజారావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో గిరిజన ప్రాంత ప్రజలకు, ముఖ్యంగా నిరుద్యోగ యువతకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు, మన ప్రభుత్వం వస్తే జిఓ నెంబర్ 3 పునరుద్దరణ చెయ్యడంతో పాటుగా స్థానిక ప్రభుత్వ సంస్థలో శతశాతం గిరిజన యువత తోనే ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే డిఎస్సి పైన మొదటి సంతకం పెడతామని చంద్రబాబు ఇచ్చిన హామీని గుర్తు చేశారు, తనకు అవకాశం ఇస్తే అరకు నియోజకవర్గం అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ప్రజల్లో పాంగి రాజారావు కు విశేషా ఆదరణ లభించిందన్నారు. అనంతరం టీడీపీ అరకు నియోజకవర్గం ఇంచార్జి దొన్ను దొర మాట్లాడుతూ ముంచంగిపుట్టు మండల ప్రజలు అందరూ పాంగి రాజారావు గారికి ఓట్లు వేసి అఖండ మెజారిటీ తో గెలిపించాలని పిలుపు నిచ్చారు. మహిళల సాధికారత సైతం ఎన్డిఏ ప్రభుత్వంతో కలుగుతుందన్నారు. ఇప్పటికి పలు మండలాల్లో పాంగి రాజారావు తో పర్యటన చెయ్యడం జరిగిందినీ ఎక్కడ చూసిన ఎన్డిఏ కూటమికి బ్రహ్మరథం పడుతూ, పాంగి రాజారావు, కొత్త పల్లి గీతా గెలుపు ఖాయమయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు వంతాల లక్ష్మణ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండబాబు, టీడీపీ మండల అధ్యక్షులు కె బలరాం, ప్రధాన కార్యదర్శి కె జాగన్నాథ్, ఎస్ బాబూజీ, సర్పంచ్ వి లక్ష్మణ్, వి ధనియా, సీనియర్ నాయకులు ఎస్ శంకర్, ఎం చిన్నబాబు, పి కామేష్,మాజీ ఎంపీటీసీ ఉబన్న మత్యరాజు మాజీ సర్పంచ్ నీలకంఠం జనసేన అధ్యక్షులు ఆర్.శ్రవణ్ కుమార్ ఉపాధ్యక్షులు సూర్యనారాయణ కూటమి అభిమానులు కార్యకర్తలు, యువత నాయకులుఅధికసంఖ్యలో పాల్గొని విజవంతం చేశారు

సమర్ధవంతంగా ఎన్నికల విధులు నిర్వహించాలి : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఎం.విజయ సునీత స్పష్టం చేసారు. స్థానిక గురుకుల కళాశాలలో రంపచోడవరం అరకు వ్యాలీ, పాడేరు అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలోని 489 మంది ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఇవి ఎంల వినియోగంపై నిర్వహించిన రెండవ విడత శిక్షణా కార్యక్రమంలో శనివారం మధ్యాహ్నం ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు నిరంతరం సమన్వయంతో విధులు నిర్వహించాలని చెప్పారు. మాక్ పోలింగ్ ప్రక్రియ నుండి పోలింగ్ రోజు నిర్వహించ వలసిన అంశాలపై పూర్తిగా అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఎన్నికల విధుల్లో ప్రతికూల పరిస్థిలు ఎదురైనా ధైర్యంగా విధులు పూర్తిచేయాలని పేర్కొన్నారు.

జిల్లా ఎన్నికల పరిశీలకులు కె. వివేకానందన్ మాట్లాడుతూ ఎన్నికల సిబ్బందికి వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేయాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియపై రూపొందించిన వీడియోను పదే పదే పరిశీలించి అవగాహన పెంచుకోవాలన్నారు. పాఠశాల తరగతి గదుల్లో విద్యార్థులకు బోధించడానికి ఏర్పాటు చేసిన చిత్రాలను కవర్ చేయాలని చెప్పారు. అరకు వ్యాలీ అసెంబ్లీ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి, ఐటిడి ఏ పిఓ వి. అభిషేక్, పాడేరు అసెంబ్లీ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి జాయింట్ కలెక్టర్ భావనా వశిష్ట్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ, పోలింగ్ విధానంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసి వివరించారు. ఉదయం శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను సద్వినియోగం చేసుకుని పోలింగ్ ను విజయవంతం చేయాలని చెప్పారు. అదే విధంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పక్కాగా అమలు చేయాలని స్పష్టం చేసారు. ఫారం 17సి, మాక్ పోల్ సర్టిఫికేట్, బ్లాక్ కవర్ సర్టిఫికేట్లను సక్రమంగా స్ట్రాంగ్ రూం కి తిరిగి అప్పగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు, రంపచోడవరం, పాడేరు, అరకు వ్యాలీ అసెంబ్లీ నియోజక వర్గాలకు చెందిన ప్రిసైడింగ్ అధికారులు, ఎపి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లకు శిక్షణ

విశాలాంధ్ర-సీలేరు : ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ అకాడమీ రాజమహేంద్రవరం నుంచి వచ్చిన 10వ బ్యాచ్ ఫారెస్ట్ బీట్ అధికార్లకు అడవులు పెంపకం, రక్షణ వంటి అంశాలపై అల్లూరి సీతారామరాజు జిల్లా సీలేరు అటవీశాఖ రేంజ్‌లో రెండు రోజుల పాటు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా శనివారం చింతపల్లి సబ్ డీఎఫ్ఓ ఎన్ఎస్బి.రాజు ఆధ్వర్యంలో రేంజ్ పరిధిలోని వలసగెడ్డ టేకు ప్లాంటేషన్‌లో టేకు తోటల పెంపకం, టేకు తోటలకు చేయవలసిన తిన్నింగ్ పనులు, నర్సరీ పెంపకం, అడవుల సంరక్షణ గురించి శిక్షణకు వచ్చిన ఫారెస్ట్ బీట్ అధికార్లకు శిక్షణ కల్పించారు. అనంతరం దారకొండ సెక్షన్ పరిధిలోని వర్తుండపాడు వద్ద ఎన్టిఎస్‌హెచ్ ప్లాంటేషన్‌లో మారుజాతి తోటల పెంపకం, చెట్లు జాతుల రకాలపై మారు జాతి మొక్కల విత్తనాలను ఏ విధంగా సేకరించాలన్న అంశాలపై నర్సరీలు పెంపకం, సంరక్షణ, అటవీ అభివృద్ధి తదితర అంశాలపై ఏపీ ఫారెస్ట్ అకాడమీ డైరెక్టర్ టి.శ్రీనివాస్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమలో సీలేరు రేంజ్ ఫారెస్ట్ అధికారి కె.శ్రీనివాసరావు, డీఆర్వో సిహెచ్. సింహాచలం పడాల్, ఫారెస్ట్ సెక్షన్ అధికారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

విత్‌డ్రా కేంద్రాల పంట పండింది

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం దారకొండ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఆధార్ విత్ డ్రా కేంద్రాల పంట పండింది. మే నెల వృద్ధాప్య పింఛన్ ఎన్నికల నేపథ్యంలో బ్యాంకులో జమ చేయడం వలన బ్యాంకుకు వెళ్లాలంటే 16 కిలోమీటర్ల దూరంలో ఉన్న సీలేరు వెళ్లలేని వృద్ధులు ఆధార్ విత్‌డ్రా కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. ఆధార్ విత్‌డ్రా కేంద్రంలో 3000 విత్ డ్రా చేసినందుకు 60 రూపాయల నుండి వంద రూపాయలు వరకు వసూలు చేస్తున్నారు. ఎంతోమంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నప్పటికీ పింఛన్లు బ్యాంకులో జమ చేయడం వలన అనేక మంది వృద్ధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీలేరు వెళ్లినప్పటికీ బ్యాంకులో ఖాళీ లేకపోతే అక్కడ కూడా ఆధార్ విత్‌డ్రా కేంద్రాన్ని ఆశ్రయించాల్సి వస్తోంది.

అలజంగి జోగారావును గెలిపించండి

విశాలాంధ్ర-సీతానగరం : వైఎస్ఆర్సీపీ ఎంఎల్ఏ అభ్యర్థిగా పోటీచేస్తున్న అలజింగి జోగారావును గెలిపించాలని కోరుతూ అన్నిగ్రామాల్లో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం చేస్తున్నట్లు మండల వైఎస్ఆర్సీపీ అద్యక్షుడు బొంగు చిట్టిరాజు, ఎంపీపీ ప్రతినిధి బలగ శ్రీరామనాయుడు జడ్పిటిసి బాబ్జి తదితరులు తెలిపారు. గత ఐదేళ్లుగా చేసిన అభివృద్ధి, సంక్షేమపథకాలు చూసి ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదిలాఉండగాపెద బోగిలలో ఎంపీటీసీ సురగాల గౌరీకిరణ్ తదితరులు అప్పయ్యపేటలో ఎంపీటీసీ బురిడి సూర్యనారాయణ తదితరులు ప్రచారాన్ని నిర్వహించారు.

నేడు, రేపు పోస్టల్ బ్యాలెట్ ఓట్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర-పార్వతీపురం : పార్వతీపురం జిల్లాలో ఎన్నికల విధుల్లో ఉంటూ ఇతర జిల్లాల్లో ఓటుహక్కు కలిగిన ఉద్యోగులు ఆది, సోమవారంనాడు (నేడు, రేపు)పార్వతీపురం మన్యంజిల్లా కేంద్రంలో కొత్తవలస నందుగల శ్రీవెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ సెంటర్ నందు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను వేయాలని జిల్లా ఎన్నికల అధికారైన జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్ ఒకప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటలనుండి సాయంత్రం 6 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ను వేయవచ్చని తెలిపారు. ఇదిలా ఉండగా పార్వతీపురం అసెంబ్లీ నియోజకవర్గంలో ఉండే ఉద్యోగులైన ఓటర్లు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేటన్ సెంటర్లో పోస్టల్ బ్యాలెట్ ను ఉపయోగించుకోవాలని తెలిపారు.

ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వండి

స్వతంత్ర అభ్యర్థి ఉదయభాను

విశాలాంధ్ర-పార్వతీపురం/సీతానగరం/ బలిజిపేట : పార్వతీపురం శాసనసభ నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనకు ఒక అవకాశం ఇవ్వండని స్వతంత్ర అభ్యర్థి గర్భాపు ఉదయభాను విజ్ఞప్తి చేస్తున్నారు. మూడు మండలాల్లో అన్నిగ్రామాల్లో ఆయన విస్తృతంగా పర్యటిస్తూ తనకు ఒక్కఅవకాశం కల్పిస్తే నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పారు. ఆయన నియోజకవర్గంలోని మూడు మండలాల్లోని అన్నిగ్రామాల్లో ఉపాధిహామీ పథకం పనులు జరిగే చెరువులు వద్దకు వెళ్లి వారితో ఆప్యాయతతో మాట్లాడటం,వారందరికీ టాటా గ్లూకోస్ ఇవ్వడం ఆయనకు అలవాటుగా మారింది. అందరూ అయన్ని చూసినవెంటనే టాటా గ్లూకోజ్ నేత వస్తున్నారని ,అందరూ పనులు పక్కన పెట్టి ఆయన వద్దకు చేరుకుంటారు. గత ఐదేళ్లుగా ఆయన ప్రతీ ఉపాధి హామీ పథకం వేతనదారుడుకు సగటున పది టాటాగ్లూకోస్ ఇచ్చి ఉంటారు. తనకు జరిగిన అన్యాయం ప్రతీ ఒక్కరికీ తెలుసని, తనకు ఖచ్చితంగా రింగు గుర్తుపై ఓటువేసి గెలిపిస్తారనే ధీమాను వ్యక్తంచేశారు. తనను ఖచ్చితంగా గెలిపిస్తారని, తన వల్లనే పార్వతీపురం అభివృద్ధి సాధ్యమని చెప్పారు. ఒక్క అవకాశం ఇవ్వండని ఉదయభాను చేస్తున్న ప్రచారంతో ఉదయభాను విజయం సాధిస్తారా లేదంటే వైఎస్ఆర్సీపీ, టీడీపి పార్టీలలో ఎవరి ఓట్లకు గండి కొడతారో మరో వారం రోజుల్లో తేలిపోతుంది. ఏదిఏమైనా ఉదయభాను ప్రచారం అన్ని గ్రామాల్లో ఆలోచనను కూడా లేవనెత్తి ఓటువేసే సమయంలో ఓటరును ప్రభావితం చేసే అవకాశం ఉందని పలువురు ఉపాధిహామీపథకం వేతన దారులు చెప్పడం గమనార్హం.

పెదబొండపల్లి ఎంపీటీసీ తెలుగుదేశంలో చేరిక

విశాలాంధ్ర-పార్వతీపురం : మండలంలోని పెదబొండపల్లి ఎంపీటీసీ మండల ఫకీరు నాయుడు శనివారంనాడు టిడిపి ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి బోనెల విజయచంద్ర సమక్షంగా తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆయనకు తెలుగుదేశం పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకట నాయుడు బోనుచంద్రమౌళి, గొరజాన చంద్రమౌళి, బార్నాల సీతారాం ,మజ్జి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా పార్వతీపురం పట్టణానికి చెందిన యందవ నిర్మలాకుమారి, ఆమె అనుచరులు కూడా వైఎస్ఆర్సీపీను వీడి తెలుగుదేశం పార్టీలో బోనెల సమక్షంలో చేరారు.

Format C-1 Declaration
(for candidate to publish in Newspapers, TV)
Declaration about criminal cases - No.12 Parvatipuram A/C
(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of Candidate : BONELA VIJAYA CHANDRA, S/o. Late Bonela Mark, 39 years, Residing at D.No. 5-40, Majjigowri Housing Colony, Venkampeta (V), Parvatipuram (M), Parvatipuram District, A.P. State, PIN - 535522.
Name of Political Party : Telugu Desam
Name of Election : GENERAL ELECTION - ASSEMBLY - 2024
Name and Constituency : PARVATIPURAM (SC)

I BONELA VIJAYA CHANDRA (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:
(A) Pending criminal cases:

S. N.	Name of Court	Case No. and dated	Status of Case(s)	Section(s) of Acts concened and brief description of offence(s)
1.	Judicial 1st Class Magistrate Court - Parvatipuram	C.r. No. 62/2024 is U/section 127A (1) /- RPA-1951 R/w 188 IPC	FIR Confirmed and Investigation is in Process.	The Arrest to Prevention of the commission of cognizable offences.
2.	Judicial 1st Class Magistrate Court - Parvatipuram	C.r. No. 88/2024 is U/section 448, 506, 509 R/w 34 IPC, 3(2) (va) SC & ST (POA) Act.	FIR Confirmed and Investigation is in Process.	The Arrest to Prevention of the commission of cognizable offences.

(B) Details about cases of conviction for criminal offences - NOT APPLICABLE

S. N.	Name of Court & date(s) of order(s)	Description of offence(s) Punishment imposed	Maximum Punishment Imposed
1.	Not Applicable	Not Applicable	Not Applicable
2.	Not Applicable	Not Applicable	Not Applicable
3.	Not Applicable	Not Applicable	Not Applicable

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election Concerned in place of name of Constitutency.
Sd/- Bonela Vijaya Chandra, (TDP), No. 12, Parvathipuram A/C

Format C-1 Declaration
(for candidate to publish in Newspapers, TV)
Declaration about criminal cases
(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of Candidate : PAMULA PUSHPA SREEVANI, D/o. Late Narayana Murthy, Chinamerangi Village, Jiyyammavalasa Mandal, Parvathipuram Manyam District, A.P.
Name of Political Party : Yuvajana Sramika Rythu Congress Party (YSRCP)
Name of Election : GENERAL ELECTION - ASSEMBLY - 2024
Name and Constituency : 11 - KURUPAM

I PAMULA PUSHPA SREEVANI (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:
(A) Pending criminal cases:

S. N.	Name of Court	Case No. and dated	Status of Case(s)	Section(s) of Acts concened and brief description of offence(s)
1.	Special Court for MLA's and MP's Vijayawda, A.P.	C.C. 29/2018 17-06-2016	Pending	SEC 143, 145, 241, R/W 149 IPC, ALLEGATION OF NUISENCE CASE UNDER AP NUISENCE ACT 1989.
NIL	NIL	NIL	NIL	NIL
NIL	NIL	NIL	NIL	NIL

(B) Details about cases of conviction for criminal offences - NOT APPLICABLE

S. N.	Name of Court & date(s) of order(s)	Description of offence(s) Punishment imposed		Maximum Punishment Imposed
NIL	NIL	NIL	NIL	NIL
NIL	NIL	NIL	NIL	NIL

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election Concerned in place of name of Constituency.

Sd/- PAMULA PUSHPA SREEVANI,
KURUPAM CONSTITUENCY

ఇండియా ప్రజాబంధు పార్టీ అభ్యర్థి ప్రచారం

విశాలాంధ్ర-సీలేరు : ఇండియా ప్రజాబంధు పార్టీ అభ్యర్థి జోసఫ్ కింటు కూరి ప్రచారంలో ముందుకు దూసుకుపోతున్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కొరకు ఏర్పాటు చేయబడిన ఇండియా ప్రజా బందు పార్టీ అభ్యర్థి ఈ ప్రాంతానికి సుపరిచితుడు. సీలేరు, దుప్పులవాడ, గుమ్మిరేవుల పంచాయతీల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అంబేద్కర్ కలలుగన్న రాజ్యం రావాలంటే తమ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఈవిఎం, వివి ప్యాడ్‌లపై పూర్తిస్థాయి అవగాహన కల్గి ఉండాలి

సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్

విశాలాంధ్ర-రంపచోడవరం : ఈనెల 13వ తారీకున జరగబోవు జనరల్ ఎలక్షన్ కు పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన అధికారులు సిబ్బంది ఈవీఎంలు, వివి ప్యాడ్ల పై పూర్తిస్థాయిలో శిక్షణ తీసుకొని పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని 53 రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి యస్. ప్రశాంత్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలోని గిరిజన సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గానికి పాడేరు డివిజన్ నుంచి వచ్చిన పిఓలు, ఏపీవోలకు ఈవీఎంలు,వివి ప్యాడ్లు శిక్షణ కార్యక్రమాన్ని రిటర్నింగ్ అధికారి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా 53 రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 399 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అదేవిధంగా ఈరోజు 8 రూములలో 320 మందికి ఎన్నికల విధులపై నియోజకవర్గ మాస్టర్ ట్రేట్కనర్లతో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా ఈ 8 రూములలో శిక్షణ పొందుతున్న ఎన్నికల అధికారులకు కొన్ని సూచనలు సలహాలు ఎన్నికల విధులపై ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ఎన్నికలు చాలా ముఖ్యమైనవని అదేవిధంగా ఒక్కొక్క పోలింగ్ కేంద్రంలో సుమారు 500 నుండి వెయ్యి మంది ఓటర్లు ఉంటారని ఆయన తెలిపారు. ఈనెల 12వ తారీకున రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రాంగణంలో రిసెప్షన్ సెంటర్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈవిషయాన్ని అందరూ గుర్తుపెట్టుకోవాలని ఆయన అన్నారు. ఎన్నికల విధులకు నియమించిన అధికారులు సిబ్బంది మీకు నియమించిన అధికారులతో సిబ్బంది ఫోన్లో ఎప్పటికప్పుడు సంప్రదించుకుంటూ ఉండాలని అదేవిధంగా ఈనెల 13వ తారీకు ఉదయం 7 గంటల నుండి సాయంకాలం నాలుగు గంటల వరకు ఎన్నికల కమిషన్ నిబంధన ప్రకారం పోలింగ్ ప్రక్రియ జరుగుతుందని ఆయన తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో పిడి యం యస్ యాప్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈయాప్‌లో ఎప్పటి కప్పుడు అప్లోడ్ చేయాలని ఆయన అన్నారు. 399 పోలింగ్ కేంద్రాలలో ఏమైనా సమస్యలు ఉన్న ఎప్పటికప్పుడు సెక్టార్ అధికారులకు తెలియజేయాలని ఆయన అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎన్నికల అధికారులకు ఎన్నికల సిబ్బందికి పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పోలింగ్ సిబ్బందికి, పోలింగ్ అధికారులకు ఐడెంటి కార్డులు జారీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. పోలింగ్ రోజున సెల్ఫోన్ సిగ్నల్ లేని ప్రాంతాలలో రన్నర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లో ఏవి రమణ, సత్యనారాయణ, డిప్యూటీ తాసిల్దారులు శివ, బి.రాజు, శ్రీధర్, స్వామి,బాలాజీ, సత్యనారాయణ, చైతన్య, విశ్వనాథ్, సరిత, వీఆర్వోలు, సీనియర్ అసిస్టెంట్లు, అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్స్, ఎన్నికల శిక్షణకు వచ్చిన పోలింగ్ అధికారులు పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ విద్యాలయంలో ప్రవేశాలకు ధరఖాస్తులు

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం ఐటిడిఎ ఆధ్వర్యంలో గల ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ విద్యాలయముల యందు 2024-25 విద్యా సంవత్సరంనకు గాను 11వ తరగతి (ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం) ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశానికి ఆన్ లైన్ వెబ్ సైట్ www.aptwgurukulam.ap.gov.in ద్వారా తే.18.05.2024ది లోగా దరఖాస్తులు చేసుకోనవలసినదిగా పార్వతీపురం ఐటిడిఎ పిఓ తెలిపారు. ఖాళీల వివరములు ఈ క్రింది విధముగా కలవు. ఈఎంఆర్ఎస్ కురుపాం ఎంపిసి - 30 , బైపిసి - 30, హెచ్ఈపి (హిస్టరీ, ఎకనామిక్స్, పాలిటిక్స్) -30, టోటల్ 90, ఈఎంఆర్ఎస్ కోటికపెంట, ఎంపిసి - 30, బైపిసి - 30, హెచ్ఈపి (హిస్టరీ, ఎకనామిక్స్, పాలిటిక్స్) - 30, టోటల్ 90, ఈఎంఆర్ఎస్ అనసభద్ర, ఎంపిసి - 30, బైపిసి - 30, హెచ్ఈపి (హిస్టరీ, ఎకనామిక్స్, పాలిటిక్స్) -30, టోటల్ 90, ఈఎంఆర్ఎస్ జివిల్ పురం, ఎంపిసి - 30, బైపిసి - 30, హెచ్ఈపి (హిస్టరీ, ఎకనామిక్స్, పాలిటిక్స్) -30, టోటల్ 90, టోటల్ సీట్లు 360. 11వ తరగతి ప్రవేశానికి ఎస్.టి కులాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2023-24 విద్యాసంవత్సరములో 10వ తరగతి పాసైన విద్యార్థులు అర్హులని, తల్లి దండ్రులను కోల్పోయిన, కోవిడ్ తో చనిపోయిన తల్లితండ్రుల పిల్లలకు మరియు దివ్యాంగులకు కోటా సీట్ల ప్రకారం భర్తీ చేయబడునని, ప్రస్తుతం ఇఎంఆర్ఎస్ నందు 10వ తరగతి పాసైన విద్యార్థులకు సీట్లను భర్తీచేసిన పిదప, మిగిలిన సీట్లను మాత్రమే భర్తీచేయబడునని తెలిపారు. పూర్తి వివరాలతో కూడిన సమాచార పత్రం కొరకు మరియు ధరఖాస్తు చేయుట కొరకు ఆన్ లైన్ వెబ్ సైట్ www.aptwgurukulam. ap.gov.in నందు చూడగలరని, సమాచార పత్రంలో ఇవ్వబడిన అర్హతలు పరిశీలించుకొని సంతృప్తి చెందిన తరువాత ధరఖాస్తులు ఆన్ లైన్‌లో సమర్పించడానికి ఆఖరు తే.18.05.2024ది. ఇతర వివరముల కొరకు కన్వీనర్ ప్రిన్సిపాల్, ఇఎంఆర్ఎస్. జివిల్ పురం -6303508032, మరియు మీకు సమీపంలో ఉన్న ప్రిన్సిపాల్స్, ఇఎంఆర్ఎస్, కురుపాం ఏ పార్వతీపురం ఫోన్ నెం. 9441121271,. ప్రిన్సిపాల్స్, ఇఎంఆర్ఎస్ అనసభద్ర ఏ వైఎస్ వలస ఫోన్ నెం. 9110356741, ప్రిన్సిపాల్, ఇఎంఆర్ఎస్ కొటికపెంట ఏ సరాయివలస ఫోన్ నెం. 7989503450. గురుకులం సెల్ ఇంచార్జ్-9490971090 వారిని సంప్రదించవలసినదిగా తెలిపారు.

మీ అందరివాడిని... మరొకసారి ఆశీర్వదించండి

ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర

విశాలాంధ్ర-పాచిపెంట : మే 13వ తేదీన జరగనున్న ఎన్నికలలో మరొకమారు తనను ఆశీర్వదించి గెలిపిస్తే గిరిజనులందరికీ అండగా ఉంటానని డిప్యూటీ సిఎం రాజన్నదొర అన్నారు. శనివారం మండలంలో పణుకువలస, మంచాడవలస, విశ్వనాధపురం పంచాయతీ లలో వైకాపా శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారం లో వైసీపీ అభ్యర్థి, డిప్యూటీ సిఎం రాజన్నదొర మాట్లాడారు. ముందుగా పణుకువలస పంచాయతీ కేంద్రంతో పాటు కోష్టువలస, చీపురువలస, కందిరివలస గిరిజన గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తాను ఎమ్మెల్యేగా ఉండి ఈ ప్రాంతాల అభివృద్ధి చేశానని గుర్తు చేశారు ఏ కష్టం వచ్చినా తానున్నానని భరోసా ఇచ్చారు ప్రతి గిరిజనుల కష్టం తన కష్టంగా భావిస్తానని తన వంతు సహాయం అందించి ఆదుకుంటానని అన్నారు. సాధ్యంకాని హామీలు అమలుకాని హామీలతో గిరిజనులను తప్పుతో పట్టిస్తున్నారని అన్నారు . తనకు మరోసారి అవకాశం కల్పించి. మీ సేవ చేసే భాగ్యాన్ని కలిగించాలని కోరారు. గిరిజన సాంప్రదాయ డప్పు వాయిద్యాలతో రాజన్నదొర కు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ అందరి సహకారంతో నియోజకవర్గం అభివృద్ధి చేసుకునేందుకు,గిరిజన ప్రజలకు సేవ చేసేందుకు మరొకమారు తనకు అవకాశం కల్పించాలని ఓటర్లను కోరారు.తెదేపా వారి మాయమాటలను నమ్మవద్దన్నారు.పొత్తులు పెట్టుకొని కూటమి అభ్యర్థిగా మోసగాళ్ల అబద్ధపు హామీలతో ప్రజల దగ్గరకు వస్తున్నారన్నారు. అమలకని సాధ్యమకాని హామీలతో ప్రజలను తప్పుత్రోవ పట్టిస్తున్నారని అన్నారు.ప్రజలంతా అప్రమత్తంగా ఉండి వారి కుయుక్తులను తిప్పి కొట్టాలన్నారు. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైకాపా ప్రభుత్వం దేనిని అన్నారు కష్టం తీరాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు ఈయన వెంట అయా ప్రాంతాల గిరిజనులతో పాటు వైకాపా నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

కురుపాం ఎన్నికలు న్యాయ నిర్ణేతలు మహిళలే...

నియోజకవర్గంలో పురుషులు కంటే 5400మంది మహిళా ఓటర్లే అధికం ప్రధాన రాజకీయ ప్రత్యర్థులు మహిళా అభ్యర్థులే..

విశాలాంధ్ర-కురుపాం: 2024సాదారణ ఎన్నికల్లో మహిళా ఓటర్లే న్యాయ నిర్ణేతలు కానున్నారు.ఎన్నకల సంఘం తాజాగా ప్రకటించిన ఓటరు జాబితాలో పురుష ఓటర్లు కంటే స్త్రీలు 5400మంది ఉండటం విశేషం.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వాలు అన్నింటా మహిళా భాగస్వామ్యం పెంచటం మరింత కీలకంగా మారుతూ అవగాహన మరింత పెంచుకోవడానికి దోహదంమైంది.ఈ ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షాలైన తెలుగు దేశం పార్టీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే ఎన్నికలు బరిలో తోయక జగదీశ్వరి, పాముల పుష్పశ్రీవాణి ఉండటంతో మరింత ప్రాచుర్యం సంతరించుకుంది.ఈ దఫా ఎమ్మెల్యే కిరీటం ను ఎవరికి కట్టబెట్టాలో నిర్ణయించేది మహిళలే అని చెప్పకతప్పదు. కురుపాం అసెంబ్లీ నియోజకవర్గంలో పురుష ఓటర్లు కంటే 5400 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. నియోజకవర్గంలో 268 పోలింగ్ కేంద్రాల పరిధిలో 1,94,114 మంది ఓటర్లు ఉండగా వీరిలో పురుషులు 94,336,మహిళా ఓటర్లు 99,736, థర్డ్ జెండర్ 42 మంది ఓటర్లు ఉన్నారు. కురుపాం మండలంలో 16,966 మంది పురుష ఓటర్లు ఉండగా 18,237 మహిళా ఓటర్లు, 12 మంది థర్డ్ జెండర్ ఉన్నారు. గుమ్మలక్ష్మీపురం మండలంలో 16,097 మంది పురుష ఓటర్లు 18852 మంది, మహిళా ఓటర్లు, 16 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. జియ్యమ్మవలస మండలంలో 21,939 మంది పురుషులు, 22,187 మంది మహిళా ఓటర్లు 8 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. కొమరాడ మండలంలో 19,879 మంది పురుష ఓటర్లు ఉండగా 21,203 మంది మహిళా ఓటర్లు, థర్డ్ జెండర్ ముగ్గురు ఉన్నారు. గరుగుబిల్లి మండలంలో 19,455 మంది పురుషులు, 19,257 మహిళా ఓటర్లు ఉన్నారు. ఇక్కడ థర్డ్ జెండర్లు లేరు.

మన్యంలో బిజెపి ఎంపీ అభ్యర్థి ప్రచారం

విశాలాంధ్ర- సీతంపేట: పార్లమెంట్ కూటమి అభ్యర్థి కొత్తపల్లి గీత తో టిడిపి నియోజక వర్గ ఇంచార్జ్ పడాల భూదేవి సీతంపేట మండలం లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య%శీ%గా గిరిజన ప్రాంతం అయినటువంటి శీలగాం, మల్లి, కుసిమి, ముత్యాలు, కోడిస, శంభాం, తొత్తడి, సీతంపేట హడ్డుబంగి పంచాయితీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కొత్తపల్లి గీత మాట్లాడుతూ ఆదివాసీ ప్రాంతాలలో విద్య, వైద్యం, రోడ్స్, మౌలికసదుపాయాలు బీజేపీ ప్రభుత్వం కల్పిస్తుందని, మోడీ గిరిజనుల పక్షపాతి అని, దేశంలో 36 పార్లమెంట్ స్థానాలలో బీజేపీ అధికారం లో ఉందని, వయోవృద్ధులు కోసం ఆయుష్మాన్ భారత్ పథకం లో భాగంగా 5 భీమా కల్పించటం జరుగుతుంది. అని అన్నారు. ఈ ఎన్నికలలో కూటమి అభర్థులను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు వారాడ సుమంత్ నాయుడు, పాలకొండ మండల అధ్యక్షులు గండి రామినాయుడు, బీజేపీ అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు, మాజీ జడ్పీటీసీ రాజబాబు, మాజీ ఎంపీపీ లు సవర కుంపి, సవర మాలయ్య, అరిక లచ్చుమయ్య,, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ బిడ్డిక జయలక్ష్మి,కోట విశ్వేశ్వరరావు,సవర కూర్మారావు, సవర బాలరాజు, సవర సిమ్మయ్య, సవర మాసయ్య, సవర సూర్యారావు, సవర మాసయ్య, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మొదటిరోజు 125 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగం

అరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.అభిషేక్

విశాలాంధ్ర-అరకులోయ రూరల్ : సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా మొదటి రోజు 125 మంది ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకున్నారని అరకు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ తెలియజేశారు. శనివారం స్థానిక కంఠభౌంసుగుడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ను నిర్వహించారు. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు ఫారం 12లో దరఖాస్తు చేసుకుని పోస్టల్ బ్యాలెట్ ను సద్వినియోగం చేసుకున్నారని చెప్పారు. ఈనెల 5వ తేదీ నుండి అరకు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎన్నికలు విధులు నిర్వర్తించే ఇతర జిల్లాల కు చెందిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేకంగా బ్యాలెట్ ఓటింగ్ సదుపాయం కల్పిస్తున్నామని చెప్పారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ఎనిమిదవ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఉదయం 9.00 గంటలకు ప్రారంభించి సాయంత్రం 5.00 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. రంపచోడవరం, పాడేరు, అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించు కోవచ్చని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం.వేంకటేశ్వర రావు, ఐటీడీఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇందుకూరుపేటలో టిడిపి అభ్యర్థి రోడ్ షో

విశాలాంధ్ర-దేవీపట్నం... మండల కేంద్రమైన ఇందుకూరు పేట లో జనసేన బిజెపి బలపరిచిన రంపచోడవరం నియోజకవర్గం తెలుగుదేశం అభ్యర్థి మిరియాల శిరీషా దేవి ఎన్నికల ప్రచారానికి సంబందించి రోడ్ షో నిర్వహించారు. ఐదేళ్లు లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో తప్పిదాలను ఏకరువు పెడుతూనే టిడిపి అధికారం లోకి వస్తే పేదల భవిష్యత్ కు చంద్రబాబు నాయుడు నవరత్నాలను అమలు ద్వారా బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఏ ఏ కార్యక్రమాలు పార్టీ చేపట్టబోతుందో ప్రజలకు వివరించారు. పోలవరం నిర్వాసితులను ప్యాకేజీలు ఇవ్వకుండా వారి బతుకులను రోడ్డు న పడేసిన ఘనత ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి దని దుయ్య బట్టారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే టిడిపి నియోజకవర్గం ఇంచార్జి వంతల రాజేశ్వరి మాట్లాడుతూ పేదల జీవితాల్లో వెలుగులు నింపుతానన్న జగన్మోహన్ రెడ్డి పోలవరం నిర్వాసితుల కుటుంబాల్లో చీకటిని నింపారని విమర్శలు గుప్పించారు. టిడిపి అధికారం లోకి వస్తే పేదల బతుకులు బాగుపడతాయని అన్నారు. ఇందుకూరు పేటలో ప్రారంభం అయిన రోడ్డు షో ఫజుల్లా బాద్ వరకు కోలాహలంగా సాగింది. మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జోరందుకున్న టీడీపీ ప్రచార కార్యక్రమాలు

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని అన్ని గ్రామాల్లో టీడీపీ ఉమ్మడి కూటమి తరపున ప్రచారాలను ముమ్మరగమ్మ్ చేస్తున్నట్లు మండల టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులు పెంట సత్యంనాయుడు, రౌతు వేణుగోపాల నాయుడులు తెలిపారు. ఇంటింటి ప్రచారం చేస్తూ టీడీపీ అభ్యర్థి బోనెల విజయ్ చంద్ర గెలుపుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా పెదబోగిల మేజర్ పంచాయతీలో సాల హరి, భాను ప్రసాద్,తేరేజమ్మ గరికయ్య, కంకణాలపల్లి అరవింద్, బుడితిశ్రీను, సబ్బాన శ్రీను, ఇజ్జాడ రాంబాబు, సూరిబాబు, చింతాడ సత్యనారాయణ, దాసు,వాసు, వెంకటరమణ, రామకృష్ణ, ఎన్ సతీష్, సాల సతీష్లు, జోగమ్మపేటలో బొమ్మినాయని లక్ష్మణరావు, గంగమ్మ, వెంకట నాయుడు,గుచ్చిమిలో బూరాడ చిరంజీవి, సూరమ్మపేటలో జక్కు పకీరు నాయుడు, సత్యనారాయణ, సురేష్, యోగేశ్వరరావుల ఆధ్వర్యంలో,గాదెలవలసలో బోగి శంకరరావు, బొన్నాడ సత్యనారాయణలు, లక్ష్మీపురంలోబోను శ్రీనివాసరావు, తామరఖండిలో వెంకట నాయుడు, రమేష్, శ్రీరాములునాయుడు, గెడ్డలుప్పిలో కర్రి శంకరరావు తదితర గ్రామాల్లో ప్రచారం చేస్తూ ఎంఎల్ఏ, ఎంపీ అభ్యర్థులు గెలుపుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా జనసేన అధ్యక్షుడు శ్రీనివాసరావు, సాయి, ధనంజయ తదితరులు కూడా ఉమ్మడి అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారాన్ని చేస్తున్నారు.

గుండెపోటుతో ఏఎస్పై మృతి

విశాలాంధ్ర-చింతూరు... చింతూరు పోలీస్ స్టేషన్లో ఏఎస్పైగా విధులు నిర్వహిస్తున్న పీవీ నాగేశ్వరావు గుండె పోటుతో మృతి చెందారు. శుక్రవారం రాత్రి ఆకస్మికంగా అనారోగ్యానికి గురికావడంతో చింతూరు ఎస్సై శ్రీనివాస్ రావు వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లారు.రాజమండ్రి బొల్లినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుండె పోటుతో మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. ప్రస్తుతం ఈయన ఏడుగురాళ్ళపల్లి అవుట్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తుండుగా ఈ విషాదకర ఘటన చోటు చేసుకుంది.

నిమ్మక జయక్రిష్ణ గెలుపే మాలక్ష్యం

వైసీపీ పార్టీ నుండి 35 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర-సీతంపేట : ఇస్సరాయి గ్రామా వైసీపీ నాయుకులు, కార్యకర్తలు,కుటుంబ ప్రతినిధిలు నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో శనివారం జనసేన పార్టీలో చేరారు. జనసేన పార్టీ అభ్యర్థి నిమ్మక జయకృష్ణ గెలుపే మా లక్ష్యం అని తెలిపారు, జనసేన పార్టీ లో చేరిన వారు సవర అప్పన్న,సవర సోడంగి, సవర రాజకుమార్,సవర సింగన్న, సవర సూరయ్య, సవర తోటయ్య, సవర కూర్మారావు,సవర రమేష్,సవర సోమేశ్, సవర చిన్నయ్య, సవర బుగన్న,సపర కరుపు, సపర కామేష్,సపర కుహ్వం,సవర సుబ్బారావు, సవర బీముడు, సవర భాపాడు, సవర తెంభయ్య,సవర రామన్న, సవర ఆనంద్, సవర సీమయ్య,సవర సుంబూరు, సవర కాడయి, సవర రాజయ్య, సవర మార్క్స్‌సవర సంతు, సవర మంగయ్య, సవర వెంకటేష్, సవర గంగయ్య, వైసీపీ పార్టీకి చెందిన 35 కుటుంబ ప్రతినిధులు జయకృష్ణ సమక్షంలో జనసేస పార్టీ చేరారు వారికి పార్టీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో లాడ శంకర్ ఉమ్మడి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

హెలీ ప్యాడ్ వద్ద భారీగా తనిఖీలు

విశాలాంధ్ర-రంపచోడవరం : రంప చోడవరం డివిజన్‌లో మారుమూల ప్రాంతమైన వై రామవరం మండలం గుర్తేడు గ్రామ సమీపంలో ఉన్న హెలీ ప్యాడ్‌ను బాంబ్ స్కాడ్ డాగ్ స్కాడ్ సిబ్బంది శనివారం తనిఖీలు నిర్వహించారు. ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో పోలింగ్ సామాగ్రి తరలించేందుకు ఈహెలీప్యాడ్ ను ఉపయోగించ నున్నట్టు ఎస్సై సాయికుమార్ తెలిపారు. సంఘ విద్రోహ శక్తులు గ్రామంలోకి ప్రవేశించకుండా ప్రత్యేక పోలీస్ బలగాలతో ఈప్రాంతాన్ని పహార కాస్తున్నట్టు ఎస్సై పేర్కొన్నారు.